CAREERINDIA

SL. No. : CC

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 47 ]
Total No. of Questions : 47 ]

**CCE RF**
**CCE RR**

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 8
[ Total No. of Printed Pages : 8

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 85-L**

**Code No. : 85-L**

# ವಿಷಯ : ಸಮಾಜ ವಿಜ್ಞಾನ

## Subject : SOCIAL SCIENCE

**(ತೆಲುಗು ಭಾಷಾಂತರ / Telugu Version)**

**(ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus)**

**(ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ + ಪುನರಾವರ್ತಿತ ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / Regular Fresh + Regular Repeater)**

ದಿನಾಂಕ : 12. 04. 2017 ]
[ Date : 12. 04. 2017

ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-30 ರವರೆಗೆ ]
[ Time : 9-30 A.M. to 12-30 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 80 ]
[ Max. Marks : 80

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక 47 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నవి.

2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.

3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.

4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.

5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

TEAR HERE TO OPEN THE QUESTION PAPER
ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

Tear here



www.careerindia.com

CAREERINDIA



I. ప్రతి అసంపూర్ణ వాక్యం / ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ జవాబులున్నాయి. అందులో ఒక్కటి మాత్రమే సరైన జవాబు. ఆ సరైన జవాబును ఎన్నుకొని, క్రమాక్షరంతో సంపూర్ణ జవాబును రాయండి : 10 × 1 = 10

1. రెగ్యులేటింగ్ శాసనంలో ఒక ప్రముఖ అంశం

   (A) అఖిల భారతీయ సంయుక్త వ్యవస్థకు అవకాశం కల్పించింది.

   (B) మతాల ఆధారంగా ప్రత్యేక ఎన్నికల క్షేత్రంను పరిచయం చేసింది.

   (C) సర్వోన్నత న్యాయాలయంను స్థాపించింది.

   (D) ప్రాంతాలలో ద్విముఖ ప్రభుత్వంను అమలు చేసింది.

2. **A** పట్టిలో నాయకులు మరియు **B** పట్టిలో వారు నిర్వహించిన పాత్రను ఇచ్చారు. వాటిని సరిగ్గా జతపరిచి సరియైన జవాబు గుంపును గుర్తించండి :

| ***A* పట్టి** | ***B* పట్టి** |
|---|---|
| (a) ఫ్రాన్సిస్ ఫర్డినెండ్ | (i) రష్యా అధ్యక్షుడు |
| (b) హిట్లర్ | (ii) ఆస్ట్రియా రాజకుమారుడు |
| (c) ముస్సోలిని | (iii) జర్మని సర్వాధికారి |
| (d) జోసెఫ్ స్టాలిన్ | (iv) ఇటలీ సర్వాధికారి |

| | ***a*** | ***b*** | ***c*** | ***d*** |
|---|---|---|---|---|
| (A) | ii | iii | iv | i |
| (B) | i | ii | iii | iv |
| (C) | iv | i | ii | iii |
| (D) | iii | iv | i | ii |

www.careerindia.com

CAREERINDIA



3. ప్రపంచ సంస్థ ప్రధాన కార్యాలయం ఉన్నది

(A) ప్యారిస్    (B) జెనీవా

(C) వాషింగ్టన్    (D) న్యూయార్క్

4. ప్రపంచ శాంతి కొరకు ప్రారంభమైన 'లీగ్ ఆఫ్ నేషన్' విఫలం అగుటకు కారణం

(A) ప్రపంచ సంస్థను స్థాపించడమైయింది.

(B) 1939లో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైయింది.

(C) మొదటి ప్రపంచ యుద్ధం అంతమైయింది.

(D) అమెరికా మరియు రష్యా మధ్య శీతలసమరం ఆరంభమైయింది.

5. 'మానవజాతి తానొక్కటే శ్రేష్ఠం' అని చెప్పిన కవి

(A) రన్న    (B) పంప

(C) జన్న    (D) పొన్న

6. ఈ భూపటములో గుర్తించిన నదీలోయల పథకాలను సరిగ్గా జతపరిచినది :




(A) 1 — తుంగభద్రా, 2 — భాక్రానంగల్, 3 — కోసి

(B) 1 — హిరాకుడ్, 2 — కోసి, 3 — భాక్రానంగల్

(C) 1 — భాక్రానంగల్, 2 — తుంగభద్రా, 3 — హిరాకుడ్

(D) 1 — కోసి, 2 — హిరాకుడ్, 3 — తుంగభద్రా



www.careerindia.com

CAREERINDIA



7. భారతదేశం నుండి అభ్రకం ఎగుమతి తక్కువైంది, ఎందుకంటే
   (A) దీని ఉత్పత్తి తక్కువైంది
   (B) దీని ఉత్పత్తి అధికమైంది
   (C) అభ్రకానికి పర్యాయవస్తువులు లభిస్తాయి
   (D) ఇది ఇనుము యేతర ఖనిజమైంది

8. భారతీయ ఆర్థిక ప్రణాళికా పితామహుడు
   (A) సర్ ఎం. విశ్వేశ్వరయ్య
   (B) నారాయణమూర్తి
   (C) డా. నార్మన్ బోర్లాగ్
   (D) డా. ప్రతాప రెడ్డి

9. రాము భవిష్యత్ లో తన కూతురు వివాహనికి పొదుపు చేయాలని అనుకొంటాడు. నీవు సలహా ఇచ్చు బ్యాంకు ఖాతా రకం
   (A) పొదుపు ఖాతా
   (B) ఆవర్తనా జమ ఖాతా
   (C) ప్రస్తుత ఖాతా
   (D) నిశ్చిత జమ ఖాతా

10. భారతదేశ మార్కెట్టులో వేర్వేరు దేశాల వస్తువులు దొరకును. దీనికి కారణమైన ప్రక్రియ
   (A) ప్రపంచీకరణం
   (B) పారిశ్రామికీకరణం
   (C) ప్రైవేటీకరణం
   (D) నగరీకరణం

II. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంతో జవాబు రాయండి : $14 \times 1 = 14$

11. కాలచక్రం అనగానేమి ?
12. స్వాతంత్ర్య భారతదేశ మొదటి రాష్ట్రపతి ఎవరు ?
13. సర్దార్ వల్లభభాయ్ పటేల్‌ని 'భారతదేశ ఉక్కు మనిషి' అని పిలుస్తారు, ఎందుకు ?
14. డా॥ డి.ఎం. నంజుండప్ప సమితిని ఎందుకు నియమించారు ?
15. భారతదేశ విదేశాంగ నీతిని నెహ్రూగారి విదేశాంగ నీతి అని వర్ణించారు, ఎందుకు ?
16. జనమంద ఎప్పుడు వివాదంగా పరివర్తనం అవుతుంది ?
17. చిప్కో ఉద్యమంను ఎందుకు ప్రారంభించారు ?
18. ఉత్తర మైదానాన్ని సముహ మైదానమని పిలుస్తారు. ఎందుకు ?



www.careerindia.com

CAREERINDIA



19. దామోదర నదిని బెంగాల్ 'కన్నీటినది' అని పిలుస్తారు, ఎందుకు ?

20. భారతదేశ పశ్చిమ తీరంలో సముద్రతీరకొత ఎక్కువగా వుంటుంది, ఎందుకు ?

21. సముద్రతీరం పొడవునా మ్యాంగ్రూవ్ అడవులను ఎందుకు పెంచుతారు ?

22. డా॥ ఎం.ఎస్. స్వామినాథన్‌ను 'భారతదేశ హరిత విప్లవ పితామహుడు' అని పిలుస్తారు. ఎందుకు ?

23. 'భారతదేశ నిజమైన అభివృద్ధి అనగా అది గ్రామాల అభివృద్ధి' అని చెప్పింది ఎవరు ?

24. ప్రపంచీకరణం వలన సరుకుల రేట్లు తక్కువ అవుతాయి, ఎట్లు ?

III. కింది ప్రశ్నలకు *రెండు* నుండి *నాలుగు* వాక్యాలలో జవాబు రాయండి : 15 × 2 = 30

25. ద్వి-ప్రభుత్వ పద్ధతిని వివరించండి.

26. ముంబై-కర్నాటక ప్రదేశాలేవి ?

27. స్వామి వివేకానందుడు యువశక్తికి ప్రేరకులయ్యారు, ఎట్లు ?

28. చైనా విప్లవ పరిణామాలేవి ?

*లేదా*

ఫ్యాసిస్ట్ వాదం లక్షణాలేవి ?

29. జనాభా పెరుగుదల సమస్యలు పెరగడానికి ఎట్లు కారణం అవుతుంది ?

30. భయోత్పాదనతో ఏర్పడు పరిణామాలను వివరించండి.

31. 'వరకట్నం ఒక సామాజిక పిడుగు' వివరించండి.

32. భారతదేశ వ్యవసాయం 'మాన్సూన్ పవనాలతో ఆడు దాగుడు మూతలాట అయింది'. సమర్థించండి.

33. మట్టి హరింపును అరికట్టాల్సిన అవసరం ఉంది, ఎందుకు ?

34. భారతదేశంలో ఆకురాల్చు అరణ్యాల లక్షణాలను తెల్పండి.



www.careerindia.com

CAREERINDIA



35. ప్రకృతి విపత్తుల నిర్వహణలో దూరసంవేది సాంకేతిక జ్ఞానం ఎట్లు సహాయపడుతున్నది ?

36. 'భారతదేశంలో తోటల పెంపకం వ్యవసాయం అపారమైన ప్రగతిని సాధించింది' వివరించండి.

37. గ్రామీణ ప్రదేశాల నుండి ప్రజలు నగరాలకు వెళ్ళు వలసల నుండి ఏర్పడు సమస్యలను తెల్పండి.

38. జాతీయ ఆదాయం ద్వారా అభివృద్ధిని కొలవడం సమంజసంకాదు, ఎందుకు ?

39. పారిశ్రామిక రంగం సృజనాత్మక కార్యాచరణం అయింది, ఎందుకు ?

IV. ఈ కింది ప్రశ్నలకు ఆరు లేదా ఎనిమిది వాక్యాలతో జవాబు రాయండి : $6 \times 3 = 18$

40. 'అనేక ఆర్థిక మార్పులు 1857 నాటి తిరుగుబాటుకు కారణమైనవి'. సమర్థించండి.

*లేదా*

రవాణా-సంపర్కం మరియు పత్రికోద్యమం అభివృద్ధి భారతదేశ స్వాతంత్ర్యోద్యమమునకు మూల కారణమైయింది. ఎట్లు ?

41. ప్రస్తుత ప్రపంచంనకు నిశ్శస్త్రీకరణ అత్యంత అవసరం అని భారతదేశం ఎందుకు ప్రతిపాదిస్తుంది ?

*లేదా*

'భారతదేశము మరియు అమెరికా దేశాల మధ్య పరస్పర సంబంధం సౌహార్దతమైనది' స్పష్టీకరించండి.

42. అస్పృశ్యత నివారణకు తీసుకొన్న రాజ్యాంగబద్ధ మరియు శాసనబద్ధ విధానాలను వివరించండి.

*లేదా*

నిరుద్యోగ సమస్యలను నివారించడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలను వివరించండి.

43. భారతదేశంలో గల ముఖ్య ఓడరేవులేవి ?

*లేదా*

భారతదేశ ప్రధాన పారిశ్రామిక వలయాలు ఏవి ?



www.careerindia.com

CAREERINDIA



44. మహాత్మా గాంధీజీగారి గ్రామస్వరాజ్యం కల్పనను వికేంద్రీకరణ నేపథ్యంలో తెల్పండి.

*లేదా*

సర్వజన ద్రవ్యం మరియు వ్యక్తిగత ద్రవ్యం మధ్యగల భిన్నత్వాలను (తేడాలు) తెల్పండి.

45. 'తపాలా కార్యాలయాలు అనేక ఆర్థిక లావాదేవీలను కూడా చేపట్టింది' సమర్థించండి.

*లేదా*

జీవిత భీమా ఎందుకు అవసరం ?

V. ఈ కింది ప్రశ్నలకు ఎనిమిది నుండి పది వాక్యాలలో జవాబు రాయండి : 4

46. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మితవాదుల పాత్రను వివరించండి.

VI. 47. భారతదేశ పటమును గీచి, దానిలో కింది వాటిని గుర్తించండి : 1 + 3 = 4

a) బాంబె హై

b) కొంకణతీరం

c) బెంగళూరు

*అంధ విద్యార్థులకు మాత్రం ఈ పర్యాయ ప్రశ్న : (ప్రశ్న సంఖ్య* ***47*** *కు బదులుగా)*

భారతీయ జనజీవనమునకు హిమాలయాల వలన కలుగు అనుకూలాలేవి ? 4

www.careerindia.com

www.careerindia.com